# స్కూల్ అసిస్టెంట్ తెలుగు మాదిరి ప్రశ్నపత్రం

1. 2016లో ఎన్నో ఒలంపిక్స్ క్రీడలను బ్రెజిల్‌లో రియోడీ జనీరా పట్టణంలో నిర్వహించనున్నారు?
   1) 30 2) 31 3) 32 4) 29

2. ఇటీవల అంగారక గ్రహంపై వాతావరణ సమాచారాన్ని సేకరించిన అమెరికా రోబో?
   1) పాత్ ఫైండర్ 2) ఆపర్చ్యూనిటీ 3) చాలెంజర్ 4) క్యూరియాసిటీ

3. ఫెడరల్ పార్లమెంట్ ఏ దేశానికి సంబంధించింది?
   1) శ్రీలంక 2) దక్షిణాఫ్రికా 3) సోమాలియా 4) దక్షిణా సుడాన్

4. సిరియా దేశ కరెన్సీ?
   1) పౌండ్ 2) క్రోనే 3) డాలర్ 4) రుపీ

5. హిందూ, బౌద్ధం, ముస్లిం మతాలు ఏ దేశంలో విస్తరించాయి?
   1) నేపాల్ 2) శ్రీలంక 3) పాకిస్తాన్ 4) నార్వే

6. అక్టోబర్ 1న ఏ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది?
   1) నైజీరియా 2) నార్వే 3) ఫిలిప్పైన్స్ 4) పోలాండ్

7. సరోజినీ నాయుడుతో సంబంధం లేని గ్రంథం?
   1) గోల్డెన్ త్రెషోల్డ్ 2) బర్డ్స్ ఆఫ్ టైం 3) బ్రోకెన్ వింగ్స్ 4) DON

8. 2012 జూలైలో వారం రోజుల పాటు నీటి ముంపునకు గురైన వన్యమృగ సంరక్షణ కేంద్రం?
   1) కజిరంగా నేషనల్ పార్క్ 2) డచ్చిగామ్ నేషనల్ పార్క్
   3) జిమ్మీ కార్బెట్ 4) గిర్ నేషనల్ పార్క్

9. 'రెండో అలెగ్జాండర్' బిరుదు ఎవరికి ఉంది?
   1) గజినీ మహమ్మద్ 2) సముద్రగుప్తుడు 3) కనిష్కుడు 4) అల్లాఉద్దీన్

10. లండన్ ఒలింపిక్స్‌లో ఎన్ని మీటర్ల షూటింగ్ విభాగంలో విజయ్‌కుమార్‌కు క్యాంసం లభించింది?
   1) 10 2) 5 3) 25 4) 8

11. 'కాలం అంచున' గ్రంథ రచయిత?
   1) వీరప్ప మొయిలీ 2) తస్లీమానస్రీన్ 3) జశ్వంత్‌సింగ్ 4) కులదీప్ నయ్యర్

12. వీటిలో వివాదస్పదమైన ప్రాజెక్ట్ కానిది?
1) ఓగినకల్ 2) జంజావతి 3) ఇందిరాసాగర్ 4) పోలవరం

13. చేర రాజులు నిర్మించిన ప్రధాన దేవాలయం?
1) నటరాజ్ 2) బురదీశ్వర 3) కైలాస 4) పద్మనాభస్వామి

14.రివాల్వర్‌ను కనిపెట్టినవారు?
1) కోల్ట్ 2) బ్యాంటిన్ 3) సింగర్ 4) బినేట్

15. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయాలాజికల్ సంస్థ' ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
1) హైదరాబాద్ 2) లక్నో 3) న్యూఢిల్లీ 4) నాగపూర్

16. 2012 ఏప్రిల్ 26న పీఎస్ఎల్‌వీ సీ-19 రాకెట్ ద్వారా ఏ ఉపగ్రహాన్ని ప్రయోగించారు?
1) జుగ్ను శాట్ 2) రీశాట్-1 3) ఎక్స్ శాట్ 4) ఓషన్ శాట్

17. నోబెల్ బహుమతికి ప్రత్యామ్నాయంగా రైట్ లైవ్లీహుడ్ అవార్డును ఏ దేశం ప్రదానం చేస్తోంది?
1) నార్వే 2) జర్మనీ 3) స్వీడన్ 4) ఫిలిప్పైన్స్

18. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ ప్రకటించింది?
1) హర్యానా 2) ఉత్తరప్రదేశ్ 3) ఆంధ్రప్రదేశ్ 4) హిమాచల్‌ప్రదేశ్

19. 2012లో భారతదేశానికి ఏ క్రీడా విభాగంలో ఒలింపిక్స్‌లో పతకం లభించలేదు?
1) బాక్సింగ్ 2) షూటింగ్ 3) రెజ్లింగ్ 4) టెన్నిస్

20. NCTC విస్తరించండి?
1) నేషనల్ కౌంటర్ ఆర్గనైజేషన్
2) నేషనల్ కౌన్సెల్ కౌంటర్ అండ్ టెర్రరిస్ట్ కౌన్సెల్
3) నేషనల్ కౌంటర్ అండ్ టెర్రరిజం కౌన్సెల్
4) నేషనల్ కౌన్సెల్ కౌంటర్ అండ్ ఆర్గనైజేషన్

21. భారతీయ విశ్వవిద్యాలయ చట్టం ఎప్పుడు ఏర్పడింది?
1) 1902 2) 1903 3) 1904 4) 1905

22. 'ఉపనయనం' ఎవరి విద్యా విధానంలో ఉంటుంది?
1) వేద 2) ముస్లిం 3) బౌద్ధ 4) జైన

23. ఏ విధానంలో సంస్కృతాన్ని బోధనా భాషగా ఉపయోగించారు?
1) వేద 2) ముస్లిం 3) బౌద్ధ 4) జైన

24. భారతదేశంలో తొలి ఉపాధ్యాయ శిక్షణా కళాశాల స్థాపించినవారు?
1) ఫ్రాన్సిస్ జేవియర్ 2) జీజెన్‌బాల్గ్ 3) మెకాలే 4) చార్లెస్‌గ్రాంట్

25. A lot is taught but is learnt అని విద్యా విధానాన్ని విమర్శించిన కమిషన్?
1) కొఠారీ 2) ఈశ్వరీభాయ్ పటేల్
3) 1986 జాతీయ విద్యా విధానం 4) యశ్‌పాల్

26. Towards enlighted human society పేరుతో నివేదిక సమర్పించిన కమిషన్?
1) యశ్‌పాల్ 2) రామమూర్తి
3) 1986 జాతీయ విద్యా విధానం 4) కొఠారీ

27. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ దక్షిణాది ప్రాంతీయ కార్యాలయం ఎక్కడుంది?
1) బెంగళూరు 2) మైసూర్ 3) హైదరాబాద్ 4) చెన్నై

28. ప్రధానోపాధ్యాయుడు చిన్నమొత్తాలకు చేసే ఖర్చులను దేనిలో నమోదు చేస్తారు?
1) లాగ్‌బుక్ 2) కంటెన్జెన్సీ రికార్డ్ 3) అక్విటెన్సీ రికార్డ్ 4) లెడ్జర్

29. ఏ ప్రణాళికా కాలంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ప్రారంభించారు?
1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

30.6 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలని పేర్కొనేఆర్టికల్?
1) 24 2) 21ఎ 3) 350ఎ 4) 351

31. సాధారణ పాఠశాలే విభిన్న విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా స్పందించాలని పేర్కొనే విద్య?
1) ప్రత్యేక 2) సమైక్య 3) సహిత 4) పైవేవీకాదు

32. ఇతరులు వ్యక్తంచేసిన పదాలను అర్థంచేసుకోవడం, తిరిగి వాటిని వ్యక్తపరచడంలో సమస్యలు?
1) డిస్‌లెక్సియా 2) డిస్‌గ్రాఫియా 3) డిస్‌కాల్కులియా 4) డిస్‌ఫేసియా

33. బహుళ ఇంద్రియ శిక్షణా పద్ధతి ఎవరికి ఉపయోగిస్తారు?
1) బుద్ధి మాంద్యులు 2) అభ్యసనా వైకల్యత ఉన్న శిశువులు 3) అంధులు 4) బధిరులు

34. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ ఎక్కడుంది?
1) సికింద్రాబాద్ 2) బెంగళూరు 3) చెన్నై 4)ముంబై

35. ప్రపంచ జనాభా దినోత్సవం?
1) మే 11 2) జూన్ 11 3) జూలై 11 4) ఆగస్ట్ 11

36. ఎప్పటికి భారతదేశంలో అభిలషణీయ జనాభా సాధించాలని గరిష్ట లక్ష్యంగా నిర్ణయించారు?

1) 2040 2) 2045 3) 2050 4) 2055

37. విలువలు తగ్గిపోవడం?

1) విలువలు లేకపోవడం 2) విలువల సంక్షోభం

3) విలువల స్థిరీకరణ 4) పైవేవీకావు

38. ఎన్‌సీఎఫ్-2005 స్టీరింగ్ కమిటీ చైర్మన్?

1) యశ్‌పాల్ 2) కొఠారీ 3) సైకియా 4) రామమూర్తి

39. ఆర్‌టీఈ – 2009 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వారానికి బోధించాల్సిన గంటలు?

1) 30 2) 35 3) 40 4) 45

40. ఆర్‌టీఈ-2009 ప్రకారం జాతీయ సలహాసంఘంలో గరిష్ట సభ్యుల సంఖ్య?

1) 10 2) 15 3) 20 4) 25

''సృష్టి స్థితి లయలు సర్వం జగదేశ్వరి ఇచ్ఛా విలాసం. జగదాంబ త్రిమూర్తులను సృష్టించి, మహావిష్ణువును తన శక్తితో సర్వదేవతా శ్రేష్టునిగా నిలిపింది. బ్రహ్మను సృష్టి కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వర్తించడానికి నియమించింది. మహేశ్వరుడ్ని లయకర్తగా నిలిపింది. విశ్వజనని తన లీలా విలాసంలో భాగంగా సాత్విక శక్తియగు శ్రీ మహాలక్ష్మిని మహావిష్ణువుకు, రాజసిక స్వరూపిణియగు శ్రీ సరస్వతిని బ్రహ్మకు, తామసిక స్వరూపిణియగు శ్రీ మహాకాళిని రుద్రునకు ప్రసాదించింది. త్రిశక్తుల సాయంతో సృష్టి స్థితి లయలు నడుస్తున్నాయి''.

''మూడు బీజాక్షరాలు, దేవి మూడు రూపాలకు సంకేతాలు. ''ఐం'' బీజాక్షరాన్ని సారస్వత బీజమంటారు. ఇది మహా సరస్వతికి సంకేతం. ''క్లీం'' బీజాన్ని కామరాజు బీజమంటారు. ఇది మహాలక్ష్మికి సంకేతం. ''హ్రీం'' బీజం మాయా బీజమని పిలువబడుతూ శక్తి స్వరూపిణియగు శ్రీ మహాకాళికి సంకేతంగా విరాజిల్లుతున్నాయి''.

41. త్రిమూర్తులను సృష్టించినవారు?

1) మహాలక్ష్మి 2) జగదేశ్వరి 3) మహాకాళి 4) సరస్వతి

42. జగదాంబ ఎవరిని సర్వదేవతా శ్రేష్టునిగా నిలిపింది?

1) బ్రహ్మ 2) రుద్రుడు 3) విష్ణువు 4) పైవారందరూ

43. 'త్రిమూర్తులు' ఏ సమాసానికి ఉదాహరణ?

1) ద్వంద్వ 2) బహువ్రీహి 3) వ్యధికరణ 4) ద్విగు

SAKSHI

44. మహాలక్ష్మికి సంకేతమైన బీజం?
   1) సారస్వత   2) కామరాజు   3) విశ్వరాజు   4) మాయా

45. మహాకాళిని రుద్రుడికు ప్రసాదించినవారు?
   1) విశ్వజనని   2) పార్వతి   3) సరస్వతి   4) మహాలక్ష్మి

46. అన్యభాషల ప్రభావం వల్ల తెలుగు భాషలో చేరిన వాక్యాలు?
   1) కర్మణి   2) కర్తరి   3) అనుకృతి   4) సంశ్లిష్ట

47. శ్రీనాథుడు తన బాల్య స్నేహితుడైన అవచి తిప్పయ సెట్టికి అంకితమిచ్చిన కావ్యం?
   1) భీమఖండం   2) కాశీఖండం   3) హరవిలాసం   4) క్రీడాభిరామం

48. మహాభారతానికి పరిశిష్ట గ్రంథం?
   1) నృసింహపురాణం   2) హరివంశం   3) హరవిలాసం   4) భాగవతం

49. తాలవ్యాచ్చులకు ముందున్న ప్రాచీన ద్రావిడ 'క' కారం తెలుగులో 'చ' కారంగా మారడాన్ని ఏమంటారు?
   1) స్వర విభక్తి   2) విప్రకర్ష   3) వర్ణ వ్యత్యయం   4) తాలవ్యీకరణం

50. సంస్కృతంలోని 'నిత్య' అనే పదం 'నిత్తెము'గా తెలుగులో మారడం?
   1) వర్ణ వ్యత్యయం   2) వర్ణ సమీకరణం   3) స్వర విభక్తి   4) వర్ణాదేశం

51. చిన్నయసూరికి 'సూరి' అనే బిరుదునిచ్చింది?
   1) సి.పి. బ్రౌన్   2) మద్రాసు ప్రభుత్వం   3) రంగాచార్యులు   4) అర్బుత్ నాట్

52. శతక లక్షణాలు ఉన్న తొలి తెలుగు శతకం?
   1) వృషాధిప   2) సుమతీ   3) భాస్కర   4) కాళహస్తీశ్వరా

53. ప్రతి చరణంలోనూ మొదటి గణం మొదటి అక్షరానికి, మూడో గణం మొదటి అక్షరరానికి, యతిమైత్రి చెల్లే పద్యం?
   1) సీసం   2) ద్విపద   3) కందం   4) తేటగీతి

54. సప్తవిధ కవుల్లో 'సరళపద విరళార్థ విస్ఫురణముగ రసమును జూపుచు' కావ్యరచన చేసేవాడు?
   1) వివేకి   2) రౌచికుడు   3) శిల్పకుడు   4) వాచకుడు

55. 'ఈ మంటలు ప్రళయాగ్ని వలె దిక్కులన్నీ కప్పి వేస్తున్నాయి'. దీనిలో ఉపమానం?
   1) మంటలు   2) దిక్కులు   3) ప్రళయాగ్ని   4) కప్పివేయడం

56. ఉత్తమ నవలా బహుమతి పొందిన బోయ జంగయ్య రచన?

1) ఎచ్చరిక 2) జాతర 3) పావురాలు 4) దీపావళి

57. 'అనంతం' ఎవరి ఆత్మకథ?

1) చలం 2) దాశరథి 3) కృష్ణశాస్త్రి 4) శ్రీశ్రీ

58. 'సమాజం వెలుపల భాష అభివృద్ధి కాదు' అని చెప్పినవారు?

1) ఆస్టిన్ 2) అరోరిన్ 3) రూసో 4) అరిస్టాటిల్

59. 'మాధ్యమ భాష వీలైనంతవరకు పిల్లల మాతృభాష కావాలి' అని తెలిపే RTE-2009 లోని సెక్షన్?

1) 22 2) 26 3) 24 4) 29

60. ఈసప్ కథలను తొలిసారి అనువదించింది?

1) కందుకూరి 2) కొడవగంటి 3) గురజాడ 4) సి. నారాయణరెడ్డి

61. రాయప్రోలు సుబ్బారావు బిరుదు?

1) కవి కోకిల 2) ఆంధ్రా కీట్స్ 3) కోకిల స్వామి 4) మధుర కవి

62. గ్రామీణ జీవితాన్ని వర్ణించే దువ్వూరి రామిరెడ్డి రచన?

1) కృషీవలుడు 2) కర్షక విలాసం 3) పెన్నేటి పాట 4) పానశాల

63. "కత్తి బెట్టే పొడిచి నావోయ్ దేవా! గాయమింకా మానలేదోయ్ దేవా"! అన్న స్మృతి గీతం ఏ కవిది?

1) నండూరి సుబ్బారావు 2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) బసవరాజు అప్పారావు 4) నాయని సుబ్బారావు

64. పురాణానికి పంచ లక్షణాలని చెప్పింది?

1) విద్యానాథుడు 2) అమరసింహుడు 3) పాల్కురికి సోమన 4) భవభూతి

65. తొలి తెలుగు నవల?

1) శ్రీ రంగరాజు చరిత్ర 2) దుర్గేశ నందిని
3) రాజశేఖర చరిత్ర 4) రామాయణ కల్పవృక్షం

66. 'అభ్యుదయ రచయితల సంఘం' ఏర్పడిన సంవత్సరం?

1) 1932 2) 1934 3) 1937 4) 1936

67. అంబేద్కర్‌ను సమకాలికులు ఏ మహర్షితో పోలుస్తారు?

1) కణ్వుడు 2) జమదగ్ని 3) విశ్వామిత్రుడు 4) అగస్త్యుడు

68. కర్మధారయానికి ఉత్తునకు అచ్చు పరమైతే ఆగమంగా వచ్చేది?
1) ర్ 2) ట్ 3) ట్ట్ 4) న్

69. లింగ, వచన, విభక్తి శూన్యాలైన పదాలు?
1) తత్సమాలు 2) గ్రామ్యాలు 3) దేశ్యాలు 4) అవ్యయాలు

70. దేవయాని, కైంకర్యం అనే పదాల్లో జరిగిన అర్థ విపరిణామం?
1) అర్థ వ్యాకోచం 2) అర్థాపకర్ష 3) అర్థోత్కర్ష 4) లక్ష్యార్థ సిద్ధి

71. తొలి తెలుగు మాట 'నాగబు' లభించిన స్తూపం?
1) అమరావతి 2) గూడూరు 3) విప్పర్ల 4) అద్దంకి

72. వేదం వెంకటరాయశాస్త్రి పాత్రోచిత భాష పేరుతో వ్యవహారిక భాషను ఉపయోగించిన నాటకం?
1) నాగానందం 2) గణపతి 3) మహాశ్వేత 4) రాజరాజు

73. ద్రవిడ భాషా తులనాత్మక వ్యాకరణం రాసినవారు?
1) సి.పి. బ్రౌన్ 2) కె.ఎం.మున్షీ 3) రాబర్ట్ కాల్డ్‌వెల్ 4) భద్రరాజు కృష్ణమూర్తి

74. వ్యవహారికం గ్రామ్యమేనని నమ్మినవారు కాకినాడలో స్థాపించిన సంస్థ?
1) ఆంధ్ర సారస్వత పరిషత్తు 2) ఆంధ్ర భాషా సంస్కరణ సభ
3) ఆంధ్ర సాహిత్య పరిషత్తు 4) ఆంధ్ర భాషాభివృద్ధి సంస్థ

75. పైన, చోడి, గాబు వంటి పదాలు ఏ మాండలికంలో ఉన్నాయి?
1) దక్షిణ 2) మధ్య 3) పూర్వ 4) ఉత్తర

76. ''గుణాలంకారయుక్త శబ్దార్థౌ కావ్యమ్'' అని నిర్వచించినవారు?
1) వామనుడు 2) భామహుడు 3) మమ్మటుడు 4) క్షేమేంద్రుడు

77. 'సాహిత్య దర్పణం' అనే అలంకార శాస్త్ర గ్రంథం రచించినవారు?
1) విద్యానాథుడు 2) భానుదత్తుడు 3) ఆనందవర్ధనుడు 4) విశ్వనాథుడు

78. మంచన 'కేయూరబాహు చరిత్ర' ఎవరికి అంకితమిచ్చాడు?
1) రాజశేఖరుడు 2) నండూరి గుండయామాత్యుడు
3) వీరభద్రారెడ్డి 4) మడికి సింగన

79. ఆధునిక వచన రచనకు పట్టుగొమ్మ అని ఎవరిని అంటారు?
1) గుడిపాటి వెంకట చలం 2) కొడవగంటి కుటుంబరావు
3) అయ్యగారి వీరభద్రరావు 4) తాపీ ధర్మారావు

SAKSHI

80. తుమ్మల సీతారామమూర్తి చౌదరికి ఉన్న బిరుదు?

1) అభినవ తిక్కన 2) గద్య తిక్కన 3) సరస్వతీపుత్ర 4) కవితా కళానిధి

81. మహాప్రాణ నాదాత్మక దంత్య స్పర్శం?

1) థ 2) ఢ 3) ధ 4) భ

82. 'తరాజు' అనే పదానికి వికృతి రూపం త్రాసు. దీనిలో 'తరాజు' ఏ భాషా పదం?

1) ఉర్దూ 2) అరబ్బీ 3) పర్షియన్ 4) హిందీ

83. సంస్కృతాంధ్ర పదబంధాన్ని మేళవించి వాక్యరచన చేసే శైలి?

1) గీర్వాణ 2) పద గుంఫన 3) మణిప్రవాళ 4) సరళ

84. చతుర్థీ తత్పురుష సమాసానికి ఉదాహరణ?

1) యూపదారువు, హోమధేనువు
2) పరోపకారం, నెలతాల్పు
3) స్వాతంత్ర్య పోరాటం, శత్రాజ్ఞ
4) జడివాన, అగ్ని భయం

85. నిత్య బహువచనానికి ఉదాహరణ?

1) నలువు, తెలువు
2) ఆముదం, చింతపండు
3) కేలు, ఇరులు
4) పేలాలు, ఉసుళ్లు

86. క్రియాధాతువుకు 'ఇనా' చేరితే ఏర్పడే వాక్యాలు?

1) అప్యర్థక 2) చేదర్థక 3) నామ్నీకరణ 4) కర్మణి

87. నిర్ధారణ పంచమీలో వచ్చే ప్రత్యయం?

1) వలన 2) పట్టి 3) కంటె 4) కొరకు

88. 'జ్వలనుడు' పదానికి వ్యుత్పత్తి?

1) జ్వాలలు కలిగినవాడు
2) మండే స్వభావం కలవాడు
3) అగ్ని జ్వాలలు ఇచ్చేవాడు
4) కాంతిని కలిగించువాడు

89. 'క్షమాజము' అనే పదానికి పర్యాయ పదాలు?

1) వృక్షము, తరువు, భూరుహం
2) చెట్టు, తనువు, వృక్షము
3) పాదపం, పాదము, తరువు
4) మహీరుహం, చక్షువు, తరువు

90. 'పురము' అనే పదానికి నానార్థాలు?

1) పరాక్రమం, ధర్మం, చూపు
2) ఇల్లు, స్వభావం, తగరం
3) అధికము, సామ్యము, శరీరం
4) పట్టణం, శరీరం, మరణం

SAKSHI

91. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి నడిపిన పత్రిక?

1) ప్రజావాణి 2) ప్రబుద్ధాంధ్ర 3) సుజాత 4) శోభ

92. గ్రంథాన్ని, గ్రంథ నేపథ్యాన్ని పరిచయం చేస్తూ రచయిత లేదా మరొకరు రాసే పరిచయ వాక్యాలు?

1) వార్తా వ్యాఖ్య 2) పీఠిక 3) సంపాదకీయ వ్యాసం 4) గల్పిక

93. తెలుగులో వచ్చిన తొలి వీధి నాటకం?

1) చింతామణి 2) వరవిక్రయం 3) కన్యాశుల్కం 4) క్రీడాభిరామం

94. పెదకోమటి వేమారెడ్డి రచించిన 'సాహిత్య చింతామణి' అనే గ్రంథం ఏ శాస్త్రం?

1) సంగీత 2) నాట్య 3) సాహిత్య 4) అలంకార

95. పినవీరభద్రుడు 'శృంగార శాకుంతలం' ఎవరికి అంకితమిచ్చారు?

1) చిల్లర వెన్నయమంత్రికి 2) బెండపూడి అన్నయామాత్యునకు
3) సాళువ నరసింగరాయలకు 4) శ్రీ కృష్ణదేవరాయలకు

96. తాళ్లపాక తిమ్మక్క మంజరీ ద్విపదలో రచించిన గ్రంథం?

1) నలచరిత్ర 2) ఉషా పరిణయం 3) సుభద్రా కళ్యాణం 4) వసుమతి చరిత్ర

97. సోమసుందర్ 'వజ్రాయుధం' ఏ సాహితీ దృక్పథానికి చెందింది?

1) భావ కవిత్వం 2) విప్లవ కవిత్వం 3) అభ్యుదయ కవిత్వం 4) దళిత వాదం

98. "సింధూరం వోలె తెలుగు సీమ నేడు వికసించినది-మందారం వోలె తెలుగు మాట నేడు వికసించినది" అన్న అభ్యుదయ కవి?

1) సి. నారాయణరెడ్డి 2) ఆరుద్ర 3) దాశరథి 4) సోమసుందర్

99. "పదవి కోసం, డబ్బు కోసం దేనికైనా తెగించే నాయకులున్న ఈ కుష్టు వ్యవస్థను నాశనం చేయాలి" అన్న కవులు?

1) విప్లవ 2) దిగంబర 3) దళిత 4) అభ్యుదయ

100. దిగంబర కవుల రెండో సంకలనాన్ని ఆవిష్కరించింది?

1) పాండు 2) రిక్షా కార్మికుడు 3) ఎడమనూరి యశోద 4) జంగాల చిట్టి

101. 'రాముడు' అనే పదాన్ని 'RAMUDU' అని అనువదిస్తే అది?

1) భావానువాదం 2) లిప్యంతరీకరణ 3) స్వేచ్ఛానువాదం 4) భావాంతరీకరణం

102. స్వతంత్ర రచన అనిపించేలా చేసే అనువాదం?

1) భావానువాదం 2) స్వేచ్ఛానువాదం 3) లిప్యానువాదం 4) పరిమితాను వాదం

103. సంక్షిప్తత, ఏకాంశవ్యగ్రత, స్వయం సమగ్రత అనేవి ఏ ప్రక్రియ?
1) నవల 2) నాటకం 3) ప్రబంధం 4) కథానిక

104. విప్లవ కవుల 'ఝంఝ' ఎవరికి అంకితం?
1) శ్రీశ్రీ 2) సుబ్బారావు పాణిగ్రాహి 3) కానూ సన్యాల్ 4) చారు మజుందార్

105. విప్లవ పోరాటంలో పాల్గొని ఉరిశిక్షకు గురైన భూమయ్య, కిష్టాగౌడ్‌ల స్మృతికి శ్రీశ్రీ రాసిన కవిత?
1) భూమ్యాకాశాలు 2) జయభేరి 3) ఖడ్గసృష్టి 4) ప్రతిజ్ఞ

106. క్రీ.శ. 1100కు ముందు శాసనాల్లో కన్పించే తత్సమ, తద్భవ, మిశ్ర సమాసాలు?
1) గణ్డ భైరవ, పోర్ముఖరామ 2) కణ్డసామి, గొల్లపల్లు
3) ఉదారబుద్ధి, చౌషష్టి 4) వేణవోజన్లు, జయమాడ

107. వ్యవహర్తల సాంస్కృతిక, వైజ్ఞానిక ఐకమత్యానికి సంకేతమైన భాష?
1) ప్రమాణ 2) మాండలిక 3) గ్రాంథిక 4) వ్యవహార

108. 'అదాలత్' ఏ భాషా పదం?
1) పర్షియన్ 2) అరబ్బీ 3) ఉర్దూ 4) మరాఠీ

109. అభేదం, ఆరోపణ ఉన్న అలంకారం?
1) ఉపమ 2) రూపక 3) ఉత్ప్రేక్ష 4) శ్లేష

110. సంస్కృత, ప్రాకృత భావంబగు భాష?
1) దేశ్యం 2) సాంస్కృతికం 3) తత్సమం 4) తద్భవం

111. సరూప క్రియా లోపం ఏ వాక్యంలో వస్తుంది?
1) సంశ్లిష్ట 2) సంయుక్త 3) తద్ధర్మార్థక 4) పైవన్నీ

112. సంగం లక్ష్మిబాయికి తల్లి పెట్టిన పేరు?
1) సీతాదేవి 2) విమల 3) లక్ష్మిదేవి 4) సత్యవతి

113. ఓరుగల్లు నగరంలోని సంస్కృత కవి?
1) విద్యానాథుడు 2) విశ్వనాథుడు 3) కాళిదాసు 4) భవభూతి

114. సూర్యవంశ రాజైన నిమికి ఆరో సంతతి?
1) దక్షుడు 2) జనకుడు 3) దేవరాతుడు 4) కుశికుడు

115. 'విహాయసము' అనే పదానికి అర్థం?
1) ఆకాశం 2) భూమి 3) పక్షి 4) మేఘం

116. 'తందానతాన' అనే పదంతో తెలుగు నాట బహుళ ప్రచారం పొందిన జానపద కళ?

1) హరికథ 2) తోలుబొమ్మలాట 3) తప్పెటలు 4) బుర్రకథ

117. మొదటి జానపద పరిశోధనా గ్రంథమైన 'జానపద గేయ సాహిత్యం' ఎవరి రచన?

1) టి.వి. సుబ్బారావు 2) బిరుదరాజు రామరాజు
3) కృష్ణకుమారి 4) గంగాధరం

118. చిలకమర్తి గయోపాఖ్యానం, గణపతి?

1) నాటకం, కథానిక 2) నవల, కథానిక 3) ప్రబంధం, కావ్యం 4) నాటకం, నవల

119. 'పక్షి' పదానికి వికృతి?

1) పులుగు 2) ఖగము 3) పక్కి 4) పక్షి

120. నవ్య సాహిత్యమాలకు సంపాదకత్వం వహించినవారు?

1) విద్వాన్ విశ్వం 2) గోపీచంద్ 3) చిన్నయసూరి 4) వీరేశలింగం

121. ఇండియాలో హిందూ ఛాందస భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన తొలి తరం స్త్రీ?

1) సరోజినీదేవి 2) రమాదేవి 3) పండిత రమాబాయి 4) ఓల్గా

122.'వామనుడి మూడో పాదం' అనే కవితను రాసిన స్త్రీవాద కవయిత్రి?

1) పాటిబండ్ల రజని 2) జయప్రభ 3) విమల 4) ఘంటసాల నిర్మల

123. ముస్లిం వాద కవుల తొలి సంకలనం?

1) జల్‌జలా 2) పుట్టుమచ్చ 3) ఆరో వర్ణం 4) జీహాద్

124. అనుభూతి వాద కవుల్లో ముందుగా పేర్కొనదగినవారు?

1) తిలక్ 2) ఇస్మాయిల్ 3) శ్రీకాంత శర్మ 4) మోహన ప్రసాద్

125. 'సతీష్ చందర్' రచించిన దళిత కవితా సంపుటి?

1) కట్టెల మోపు 2) చండాల చాటింపు 3) పంచమవేదం 4) అగ్నిశ్వాస

126. జంధ్యం పేరుతో ద్విజన్మను సృష్టించి సమాజంలో సమానత లేకుండా చేశారని వాపోయినవారు?

1) నగేష్ బాబు 2) సతీష్ చందర్ 3) సుందర రాజు 4) కత్తి పద్మారావు

127. దాశరథి ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి లభించింది?

1) అగ్నిధార 2) తిమిరంతో సమరం 3) పునర్నవం 4) కవితా పుష్పకం

128. నామ, ఆఖ్యాతాల రెండింటిలో నామ పదాలే ఉంటే అది?

1)క్రియారహిత వాక్యం 2)నామాఖ్యానం 3) 1,2 4) క్రియాఖ్యానం

129 'తెలుగు అధికార భాషా సంఘం' స్థాపించిన రోజు?

1) 1974 మార్చి 9 2)1974 మార్చి 19
3)1975 మార్చి 19 4) 1976 మార్చి 19

130. సమాధాన పత్రం ఎవరు దిద్దినా ఒకే రకమైన మార్కులు రావడం ఏ ఉత్తమ నికష లక్షణం?

1) ప్రామాణికత 2) విషయనిష్ఠత 3) విశ్వసనీయత 4) సమగ్రత

131. మాతృభాషా బోధకుడికి ఉండాల్సిన సామాన్య లక్షణం కానిది?

1) సహనం 2) నిష్పక్షపాత బుద్ధి 3) సామాజిక చైతన్యం 4) సహృదయం

132. భావ సమైక్యత ద్వారా తన భావాలను తెల్పడానికి తోడ్పడే ప్రశ్నలు?

1) లఘూత్తర 2) వ్యాసరూప 3) అతి లఘూత్తర 4) బహుళైచ్ఛిక

133. పరిగణనం కంటే మూల్యాంకనం?

1) సమగ్రమైంది 2) విశాల పరిధి ఉన్నది 3) విశిష్టమైంది 4) పైవన్నీ

134. భాషా ప్రయోగశాల దేనికి తోడ్పడుతుంది?

1) బోధన 2) అభ్యసన 3) మూల్యాంకనం 4) పైవన్నీ

135. 'యూజీసీ' ఏ స్థాయి పాఠ్యాంశాలను విద్యార్థులకు టీవీ ద్వారా ప్రసారం చేస్తోంది?

1) ప్రాథమిక 2) ప్రాథమికోన్నత 3) ఉన్నత 4) కళాశాల

136. 'నమూనాలు' ఏ రకమైన బోధనాభ్యసన సామగ్రి?

1) దృశ్య 2) శ్రవణ 3) దృశ్య శ్రవణ 4) ఏదీ కాదు

137. సూక్ష్మ బోధనను సిద్ధాంతీకరించి శిక్షణకు అనుకూలం చేసినవారు?

1) హోరాస్ ఆబర్లైన్ 2) రాస్ 3) బి.ఎన్. ఝా 4) లెయిడ్ ట్రంప్

138. 'The technology of teaching' గ్రంథకర్త?

1) గుడ్‌మన్ 2) రాస్ 3) ముర్రే 4) స్కిన్నర్

139. భాషణాశక్తి, కథాకథన సామర్థ్యం ఏ పద్ధతి వల్ల పెంపొందుతుంది?

1) నాటకీకరణ 2) కృత్యాధార 3) డాల్టన్ 4) ప్రాజెక్టు

140. ప్రాజెక్టు పద్ధతిని ఒక జీవన విధానం, జీవితాంతర్భాగంగా గుర్తించినవారు?
1) జాన్ డ్యూయీ 2) కీల్ ప్యాట్రిక్ 3) స్టీవెన్సన్ 4) బల్లార్డ్

141. బోధన కాలపరిమితి ముప్పై నిమిషాలు మాత్రమే ఉండే ఆధునిక ధోరణి పద్ధతి?
1) కిండర్ గార్టెన్ 2) క్రీడా 3) మాంటిస్సోరి 4) ఉద్యమ

142. మేరియా మాంటిస్సోరి ఏ దేశస్థురాలు?
1) ఇటలీ 2) భారత్ 3) చైనా 4) అమెరికా

143.డాల్టన్, మాంటిస్సోరి, హ్యూరిస్టిక్, ప్రాజెక్టు మొదలైన నవీన బోధనా పద్ధతులకు ప్రాతిపదికైన పద్ధతి?
1) క్రీడా 2) పథక 3) ప్రకల్పన 4) ఉద్యమ

144. 'మంజరీ మధుకరీయం' ఓ?
1) కథ 2) నవల 3) ప్రకరణం 4) విమర్శ గ్రంథం

145. కథా బోధన పద్ధతుల్లో ఏ పద్ధతి వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుంది?
1) కథన 2) ప్రదర్శన 3) అభినయ 4) పూరణ

146. ఉపవాచకానికి వ్యవహారంలో లేని పేరు?
1) గౌణ వాచకం 2) పురాణ వాచకం 3) పూరణ వాచకం 4) విస్తార పఠన వాచకం

147. పాఠశాల స్థాయిలో విద్యార్థులతో చేయించే వ్యాసరచన?
1) 1 లేదా 2 పేజీలు
2) 4 లేదా 5 పేరాలు
3) 20 నుంచి 30 వాక్యాలకు మించకూడదు
4) పైవన్నీ

148 శిశు మనస్తత్వానికి అనుకూలమైన వ్యాకరణ బోధన పద్ధతి?
1) అనుమానోపపత్తి 2) నిగమోపపత్తి 3) అనుసంధాన 4) ప్రాయోగిక

149. భావవ్యక్తీకరణకు ప్రాతిపదిక?
1) భావం 2) వాక్యం 3) అక్షరం 4) ధ్వని

150. "Suggestions for the teaching of the mother tongue in India" రచయిత?
1) రాస్ 2) బి.ఎన్. ఝా 3) గిల్బర్ట్ 4) డబ్ల్యు.ఎం. రైబర్న్

151. 'వాగర్థావివసంపృక్తౌ..... పార్వతీ పరమేశ్వరౌ' అనే శ్లోకం దేనిలోనిది?
1) రఘువంశం ప్రథమసర్గ
2) రఘువంశం ద్వితీయసర్గ
3) రఘువంశం తృతీయసర్గ
4) రఘువంశం పంచమసర్గ

152. భాషా పుస్తకాలు ఎన్ని రకాలు?
1) 3 2) 8 3) 4 4) 7

153. మూడు, నాలుగు తరగతుల పుస్తకాల అక్షరాల సైజు ఎన్ని పాయింట్లు?
1) 20 2) 16 3) 14 4) 18

154. భావప్రకటనకు తోడ్పడేది?
1) భాషణం 2) లేఖనం 3) 1, 2 4) శ్రవణం

155. విద్యార్థికి సంబంధించిన మొత్తం పాఠశాల జీవితాన్ని విద్యా ప్రణాళికగా భావించొచ్చని అభిప్రాయ పడిన విద్యా కమిషన్?
1) 1952-53 సెకండరీ 2) కొఠారీ 3) ఈశ్వరీభాయి పటేల్ 4) జనార్థన్‌రెడ్డి

156. లేఖనం ముఖ్య లక్షణాలు?
1) స్పష్టత 2) సమత 3) వేగం, రీతి, భంగిమ 4) పైవన్నీ

157. భాషపై అధికారాన్ని సంపాదించడానికి అవసరమయ్యే పఠనం?
1) క్షుణ్న 2) మౌన 3) విస్తార 4) ప్రకాశ

158. 'దంత్యాలు'?
1)త, థ, ద, ధ, న 2)ట, ఠ, డ, ఢ, ణ 3)ప, ఫ, బ, భ, మ 4)క, ఖ, గ, ఘ, ఙ

159. ద్వితీయ భాషా బోధనకు అత్యంత మేలైన పద్ధతి?
1) సంభాషణ 2) చిత్రాల 3) అనువాద 4) సన్నివేశ

160. బోధనా లక్ష్యాల సూక్ష్మ రూపాలు?
1) లక్ష్యాలు 2) గమ్యాలు 3) ధ్యేయాలు 4) స్పష్టీకరణాలు

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 3 | 4) 1 | 5) 1 | 6) 1 | 7) 4 | 8) 1 |
| 9) 4 | 10) 3 | 11) 1 | 12) 1 | 13) 4 | 14) 1 | 15) 3 | 16) 2 |
| 17) 3 | 18) 3 | 19) 4 | 20) 3 | 21) 1 | 22) 1 | 23) 1 | 24) 2 |
| 25) 4 | 26) 2 | 27) 1 | 28) 2 | 29) 2 | 30) 2 | 31) 3 | 32) 4 |
| 33) 2 | 34) 1 | 35) 3 | 36) 2 | 37) 2 | 38) 1 | 39) 4 | 40) 2 |
| 41) 2 | 42) 3 | 43) 4 | 44) 2 | 45) 1 | 46) 1 | 47) 3 | 48) 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 49) 4 | 50) 2 | 51) 4 | 52) 1 | 53) 1 | 54) 3 | 55) 3 | 56) 2 |
| 57) 4 | 58) 2 | 59) 4 | 60) 1 | 61) 3 | 62) 1 | 63) 3 | 64) 2 |
| 65) 1 | 66) 4 | 67) 2 | 68) 2 | 69) 4 | 70) 2 | 71) 1 | 72) 1 |
| 73) 3 | 74) 3 | 75) 3 | 76) 1 | 77) 4 | 78) 2 | 79) 2 | 80) 1 |
| 81) 3 | 82) 3 | 83) 3 | 84) 1 | 85) 4 | 86) 1 | 87) 3 | 88) 2 |
| 89) 1 | 90) 4 | 91) 2 | 92) 2 | 93) 4 | 94) 4 | 95) 1 | 96) 3 |
| 97) 3 | 98) 1 | 99) 2 | 100) 4 | 101) 2 | 102) 2 | 103) 4 | 104) 2 |
| 105) 1 | 106) 3 | 107) 1 | 108) 3 | 109) 2 | 110) 4 | 111) 2 | 112) 4 |
| 113) 1 | 114) 3 | 115) 1 | 116) 4 | 117) 2 | 118) 4 | 119) 3 | 120) 1 |
| 121) 3 | 122) 2 | 123) 4 | 124) 1 | 125) 3 | 126) 4 | 127) 2 | 128) 3 |
| 129) 2 | 130) 3 | 131) 4 | 132) 2 | 133) 4 | 134) 4 | 135) 4 | 136) 1 |
| 137) 1 | 138) 4 | 139) 1 | 140) 4 | 141) 1 | 142) 1 | 143) 1 | 144) 3 |
| 145) 4 | 146) 2 | 147) 4 | 148) 1 | 149) 2 | 150) 4 | 151) 1 | 152) 3 |
| 153) 4 | 154) 3 | 155) 1 | 156) 4 | 157) 1 | 158) 1 | 159) 2 | 160) 4 |

SAKSHI